12. వీరికి పూర్వం నూ'హ్ మరియు 'ఆద్ (జాతి) వారు మరియు మేకుల ఫిర్'ఔన్ జాతులవారు సత్యాన్ని తిరస్కరించారు;

13. మరియు, స'మూద్ మరియు లూ'త్ జాతుల వారు మరియు అ'య్కహ్ (మద్‌యన్)[1] వాసులు అందరూ ఇలాంటి వర్గాలకు చెందిన వారే.

14. ఇక వీరిలో ఏ ఒక్కరూ ప్రవక్తలను అసత్యవాదులని తిరస్కరించకుండా ఉండ లేదు, కావున నా శిక్ష అనివార్య మయ్యింది.

15. మరియు వీరందరూ కేవలం ఒక ధ్వని[2] కొరకు మాత్రమే ఎదురు చూస్తున్నారు, దానికి ఎలాంటి నిలుపుదల ఉండదు.

16. మరియు వారు: "ఓ మా ప్రభూ! లెక్కదినానికి ముందే మా భాగం మాకు తొందరగా ఇచ్చివెయ్యి."[3] అని అంటారు.

17. (ఓ ము'హమ్మద్!) వారి మాటల యెడల నీవు సహనంవహించు మరియు బలవంతుడైన, మా దాసుడు దావూద్‌ను జ్ఞాపకం చేసుకో.[4] నిశ్చయంగా, అతను ఎల్లప్పుడూ పశ్చాత్తాపంతో (అల్లాహ్ వైపునకు) మరలుతూ ఉండేవాడు.

كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوحٍ وَعَادٌ
وَفِرْعَوْنُ ذُو ٱلْأَوْتَادِ ﴿١٢﴾
وَثَمُودُ وَقَوْمُ لُوطٍ وَأَصْحَٰبُ لْـَٔيْكَةِ ۚ
أُو۟لَٰٓئِكَ ٱلْأَحْزَابُ ﴿١٣﴾
إِن كُلٌّ إِلَّا كَذَّبَ ٱلرُّسُلَ
فَحَقَّ عِقَابِ ﴿١٤﴾
وَمَا يَنظُرُ هَٰٓؤُلَآءِ إِلَّا صَيْحَةً
وَٰحِدَةً مَّا لَهَا مِن فَوَاقٍ ﴿١٥﴾
وَقَالُوا۟ رَبَّنَا عَجِّل لَّنَا قِطَّنَا قَبْلَ يَوْمِ
ٱلْحِسَابِ ﴿١٦﴾
ٱصْبِرْ عَلَىٰ مَا يَقُولُونَ وَٱذْكُرْ عَبْدَنَا
دَاوُۥدَ ذَا ٱلْأَيْدِ ۖ إِنَّهُۥٓ أَوَّابٌ ﴿١٧﴾

---

1. అ'య్కహ్ వాసుల గాథ కొరకు చూడండి, 26:176.

2. పునరుత్థాన దినమున ఇస్రాఫీల్ ('అ.స.) ఊదే బాకా ధ్వని, అరుపు, ప్రేలుడు గర్జన లేక శబ్దం. ఇంకా చూడండి, 36:29, 49, 53.

3. అంటే వారు పునరుత్థానదినం గురించి పరిహాసం చేస్తూ: 'ఆ దినం రాకముందే మా భాగపు శిక్ష మాకు ఇవ్వు.' అని అంటున్నారు. చూడండి, 8:32.

4. అల్లాహ్ (సు.తా.)కు ప్రియమైనవి దావూద్ ('అ.స.) నమా'జ్ మరియు అతని ఉపవాసం. అతను సగం రాత్రి నిద్రపోయే వారు, లేచి మూడోవంతు రాత్రి నమా'జ్ చేసేవారు. అతను రోజు విడిచి రోజు ఉపవాసం ఉండేవారు. అతను యుద్ధరంగాన్ని విడిచి ఎన్నడూ పారిపోలేదు ('స'హీ'హ్ బు'ఖారీ, ముస్లిం).

18. నిశ్చయంగా, మేము పర్వతాలను అతనితోబాటు సాయంత్రం మరియు ఉదయం మా పవిత్రతను కొనియాడుతూ ఉండేటట్లు చేశాము.

19. మరియు పక్షులు కూడా గుమికూడేవి. అంతా కలసి ఆయన (అల్లాహ్) వైపుకు మరలే వారు.

20. మరియు మేము అతని సామ్రాజ్యాన్ని పటిష్ఠపరిచాము మరియు మేము అతనికి వివేకాన్ని మరియు తిరుగులేని తీర్పు చేయడంలో, నేర్పరితనాన్ని ప్రసాదించాము. (5/8)

21. * మరియు తగవులాడుకొని వచ్చిన ఆ ఇద్దరి వార్త నీకు చేరిందా?[1] వారు గోడ ఎక్కి అతని ప్రార్థనా గదిలోకి వచ్చారు.

22. వారు దావూద్ వద్దకు వచ్చినపుడు, అతను వారిని చూసి బెదిరిపోయాడు. వారన్నారు: "భయపడకు! మేమిద్దరం ప్రత్యర్థులం, మాలో ఒకడు మరొకనికి అన్యాయం చేశాడు. కావున నీవు మా మధ్య న్యాయంగా తీర్పుచెయ్యి. మరియు నీతిమీరి నడువకు, మాకు సరైనమార్గం వైపునకు మార్గదర్శకత్వం చెయ్యి.

23. "వాస్తవానికి, ఇతడు నా సోదరుడు, ఇతనివద్ద తొంభై తొమ్మిది ఆడ గొర్రెలున్నాయి మరియు నా దగ్గర కేవలం ఒకే ఒక్క ఆడగొర్రె ఉంది, అయినా ఇతడు అంటున్నాడు: 'దీనిని నాకివ్వు.' మరియు తన మాటల నేర్పుతో నన్ను వశపరచుకుంటున్నాడు."

إِنَّا سَخَّرْنَا ٱلْجِبَالَ مَعَهُۥ يُسَبِّحْنَ
بِٱلْعَشِيِّ وَٱلْإِشْرَاقِ ﴿١٨﴾
وَٱلطَّيْرَ مَحْشُورَةً ۖ كُلٌّ لَّهُۥٓ أَوَّابٌ ﴿١٩﴾
وَشَدَدْنَا مُلْكَهُۥ وَءَاتَيْنَٰهُ
ٱلْحِكْمَةَ وَفَصْلَ ٱلْخِطَابِ ﴿٢٠﴾
۞ وَهَلْ أَتَىٰكَ نَبَؤُا۟ ٱلْخَصْمِ إِذْ
تَسَوَّرُوا۟ ٱلْمِحْرَابَ ﴿٢١﴾
إِذْ دَخَلُوا۟ عَلَىٰ دَاوُۥدَ فَفَزِعَ مِنْهُمْ ۖ قَالُوا۟
لَا تَخَفْ ۖ خَصْمَانِ بَغَىٰ بَعْضُنَا عَلَىٰ
بَعْضٍ فَٱحْكُم بَيْنَنَا بِٱلْحَقِّ وَلَا تُشْطِطْ
وَٱهْدِنَآ إِلَىٰ سَوَآءِ ٱلصِّرَٰطِ ﴿٢٢﴾
إِنَّ هَٰذَآ أَخِى لَهُۥ تِسْعٌ وَتِسْعُونَ نَعْجَةً
وَلِىَ نَعْجَةٌ وَٰحِدَةٌ فَقَالَ أَكْفِلْنِيهَا
وَعَزَّنِى فِى ٱلْخِطَابِ ﴿٢٣﴾

---

1. చాలా మంది వ్యాఖ్యాతల ప్రకారం ఆ ఇద్దరు ప్రత్యర్థులు దైవదూతలు.

24. (దావూద్) అన్నాడు: "వాస్తవంగా, నీ ఆడగొర్రెను తన గొర్రెలలో కలుపుకోవటానికి అడిగి, ఇతడు నీపై అన్యాయం చేస్తున్నాడు. మరియు వాస్తవానికి, చాలా మంది భాగస్థులు ఒకరికొకరు అన్యాయం చేసుకుంటూ ఉంటారు, విశ్వసించి సత్కార్యాలు చేసేవారు తప్ప! కాని అటువంటి వారు కొందరు మాత్రమే!" వాస్తవానికి మేము అతనిని (దావూద్‌ను) పరీక్షిస్తున్నామని అతను అర్థం చేసుకున్నాడు. కాబట్టి తన ప్రభువును క్షమాపణ వేడుకున్నాడు. మరియు సాష్టాంగం (సజ్దా)లో పడిపోయాడు. మరియు పశ్చాత్తాపంతో (అల్లాహ్‌వైపుకు) మరలాడు. ۩

25. అప్పుడు మేము అతని ఆ (తప్పును) క్షమించాము. మరియు నిశ్చయంగా మా వద్ద అతనికి సాన్నిహిత్యం మరియు మంచి స్థానం కూడా ఉన్నాయి.

26. (మేము అతనితో ఇలా అన్నాము): "ఓ దావూద్! నిశ్చయంగా, మేము నిన్ను భూమిలో ఉత్తరాధికారిగా నియమించాము. కావున నీవు ప్రజల మధ్య న్యాయంగా తీర్పుచెయ్యి మరియు నీ మనోకాంక్షలను అనుసరించకు, ఎందుకంటే అవి నిన్ను అల్లాహ్ మార్గం నుండి తప్పిస్తాయి." నిశ్చయంగా, ఎవరైతే అల్లాహ్ మార్గం నుండి తప్పిపోతారో, వారికి లెక్క దినమును మరచిపోయిన దాని ఫలితంగా, కఠినమైన శిక్ష పడుతుంది.

قَالَ لَقَدۡ ظَلَمَكَ بِسُؤَالِ نَعۡجَتِكَ إِلَىٰ
نِعَاجِهِۦۖ وَإِنَّ كَثِيرٗا مِّنَ ٱلۡخُلَطَآءِ لَيَبۡغِي
بَعۡضُهُمۡ عَلَىٰ بَعۡضٍ إِلَّا ٱلَّذِينَ ءَامَنُواْ
وَعَمِلُواْ ٱلصَّٰلِحَٰتِ وَقَلِيلٞ مَّا هُمۡۗ
وَظَنَّ دَاوُۥدُ أَنَّمَا فَتَنَّٰهُ فَٱسۡتَغۡفَرَ
رَبَّهُۥ وَخَرَّۤ رَاكِعٗاۤ وَأَنَابَ۩ ٢٤

فَغَفَرۡنَا لَهُۥ ذَٰلِكَۖ وَإِنَّ لَهُۥ عِندَنَا
لَزُلۡفَىٰ وَحُسۡنَ مَـَٔابٖ ٢٥

يَٰدَاوُۥدُ إِنَّا جَعَلۡنَٰكَ خَلِيفَةٗ فِي
ٱلۡأَرۡضِ فَٱحۡكُم بَيۡنَ ٱلنَّاسِ بِٱلۡحَقِّ
وَلَا تَتَّبِعِ ٱلۡهَوَىٰ فَيُضِلَّكَ عَن
سَبِيلِ ٱللَّهِۚ إِنَّ ٱلَّذِينَ يَضِلُّونَ عَن
سَبِيلِ ٱللَّهِ لَهُمۡ عَذَابٞ شَدِيدُۢ
بِمَا نَسُواْ يَوۡمَ ٱلۡحِسَابِ ٢٦

وَمَا خَلَقْنَا ٱلسَّمَآءَ وَٱلْأَرْضَ وَمَا بَيْنَهُمَا بَٰطِلًا ۚ ذَٰلِكَ ظَنُّ ٱلَّذِينَ كَفَرُوا۟ ۚ فَوَيْلٌ لِّلَّذِينَ كَفَرُوا۟ مِنَ ٱلنَّارِ ﴿٢٧﴾

27. మరియు మేము ఈ ఆకాశాన్ని మరియు ఈ భూమిని మరియు వాటిమధ్య ఉన్నదాన్నంతా వృథాగా సృష్టించలేదు! ఇది సత్యాన్ని తిరస్కరించిన వారి భ్రమ మాత్రమే.[1] కావున అట్టి సత్యతిరస్కారులకు నరకాగ్ని బాధ పడనున్నది!

أَمْ نَجْعَلُ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ كَٱلْمُفْسِدِينَ فِى ٱلْأَرْضِ أَمْ نَجْعَلُ ٱلْمُتَّقِينَ كَٱلْفُجَّارِ ﴿٢٨﴾

28. ఏమీ? మేము విశ్వసించి, సత్కార్యాలు చేసేవారిని భూమిలో కల్లోలం రేకెత్తించే వారితో సమానులుగా చేస్తామా? లేక మేము దైవభీతి గలవారిని దుష్టులతో సమానులుగా చేస్తామా?[2]

كِتَٰبٌ أَنزَلْنَٰهُ إِلَيْكَ مُبَٰرَكٌ لِّيَدَّبَّرُوٓا۟ ءَايَٰتِهِۦ وَلِيَتَذَكَّرَ أُو۟لُوا۟ ٱلْأَلْبَٰبِ ﴿٢٩﴾

29. (ఓ ము'హమ్మద్!) మేము ఎంతో శుభవంతమైన ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్‌ను) నీపై అవతరింపజేశాము. ప్రజలు దీని సూచన(ఆయతు)లను గురించి యోచించాలని మరియు బుద్ధిమంతులు దీని నుండి హితబోధ గ్రహించాలని.

وَوَهَبْنَا لِدَاوُۥدَ سُلَيْمَٰنَ ۚ نِعْمَ ٱلْعَبْدُ ۖ إِنَّهُۥٓ أَوَّابٌ ﴿٣٠﴾

30. మరియు మేము దావూద్‌కు సులైమాన్‌ను ప్రసాదించాము. అతను ఉత్తమ దాసుడు! నిశ్చయంగా, అతను ఎల్లప్పుడు మా వైపునకు పశ్చాత్తాపంతో మరలుతూ ఉండేవాడు.

إِذْ عُرِضَ عَلَيْهِ بِٱلْعَشِىِّ ٱلصَّٰفِنَٰتُ ٱلْجِيَادُ ﴿٣١﴾

31. ఒకరోజు సాయంకాలం అతని ముందు మేలుజాతి, వడిగల గుర్రాలు ప్రవేశపెట్టబడినప్పుడు;

---

1. చూడండి, 3:191, 10:5.
2. ఇహలోకంలో కొందరు దుర్మార్గులు ఎన్నో సుఖసంతోషాలను అనుభవిస్తూ ఉండవచ్చు. మరియు దైవభీతిగల సద్పురుషులు ఆర్థిక మరియు భౌతిక కష్టాలకు గురికావచ్చు. దీని అర్థం మేమిటంటే అల్లాహ్ (సు.తా.) దగ్గర ప్రతిదాని లెక్క ఉంది కాబట్టి రాబోయే శాశ్వతమైన పరలోక జీవితంలో ప్రతివానికి తన కర్మలకు తగిన ప్రతిఫలం దొరుకుతుంది. ఎవ్వరికీ ఎలాంటి అన్యాయం జరుగదు. అల్లాహ్ (సు.తా.) ప్రతిదానికి ఒక గడువు నియమించిఉన్నాడు.

فَقَالَ إِنِّيٓ أَحۡبَبۡتُ حُبَّ ٱلۡخَيۡرِ عَن ذِكۡرِ رَبِّي حَتَّىٰ تَوَارَتۡ بِٱلۡحِجَابِ ٣٢

32. అతను అన్నాడు: "అయ్యో! వాస్తవంగా నేను నా ప్రభువు స్మరణకు బదులుగా ఈ సంపదను (గుర్రాలను) ప్రేమించాను." చివరకు (సూర్యుడు) కనుమరుగైపోయాడు.

رُدُّوهَا عَلَيَّۖ فَطَفِقَ مَسۡحَۢا بِٱلسُّوقِ وَٱلۡأَعۡنَاقِ ٣٣

33. (అతను ఇంకా ఇలా అన్నాడు): "వాటిని నా వద్దకు తిరిగి తీసుకురండి." తరువాత అతను వాటి పిక్కలను మరియు మెడలను నిమరసాగాడు.[1]

وَلَقَدۡ فَتَنَّا سُلَيۡمَٰنَ وَأَلۡقَيۡنَا عَلَىٰ كُرۡسِيِّهِۦ جَسَدٗا ثُمَّ أَنَابَ ٣٤

34. మరియు వాస్తవానికి మేము సులైమాన్‌ను పరీక్షకు గురిచేశాము మరియు అతని సింహాసనంపై ఒక కళేబరాన్ని[2] పడవేశాము, అప్పుడతను పశ్చాత్తాపంతో మా వైపునకు మరలాడు.

قَالَ رَبِّ ٱغۡفِرۡ لِي وَهَبۡ لِي مُلۡكٗا لَّا يَنۢبَغِي لِأَحَدٖ مِّنۢ بَعۡدِيٓۖ إِنَّكَ أَنتَ ٱلۡوَهَّابُ ٣٥

35. అతను ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, నా తరువాత మరెవ్వరికీ లభించనటువంటి సామ్రాజ్యాన్ని నాకు ప్రసాదించు. నిశ్చయంగా, నీవే సర్వవర ప్రదాతవు!"

فَسَخَّرۡنَا لَهُ ٱلرِّيحَ تَجۡرِي بِأَمۡرِهِۦ رُخَآءً حَيۡثُ أَصَابَ ٣٦

36. అప్పుడు మేము గాలిని అతనికి వశపరచాము. అది అతని ఆజ్ఞానుసారంగా, అతడు కోరినవైపునకు తగినట్లుగా మెల్లగా వీచేది.[3]

---

1. ఆయత్‌లు 32 మరియు 33 యొక్క ఈ అనువాదం ఇమామ్ ఇబ్నె-జరీర్ 'తబరీ వ్యాఖ్యానాన్ని అనుసరించి ఉంది.

2. జసదన్: కళేబరం, దీనిని గురించిన వివరాలు, ఖుర్ఆన్ మరియు 'హదీస్'లలో లేవు. ఒక బు'ఖారీ (ర'హ్మ) 'హదీస్' ప్రకారం: అది వికలాంగుడిగా పుట్టిన అతని కుమారుని శరీరం. నోబుల్ ఖుర్ఆన్ ఈ శబ్దాన్ని షై'తాన్ అని వివరించింది. అల్లాహు ఆలమ్.

3. చూడండి, 21:81-82 అక్కడ తీవ్రమైన గాలి వీచినట్లు చెప్పబడింది. ఆ తీవ్రమైన గాలి కూడా అల్లాహ్ (సు.తా.) అనుమతితో సులైమాన్ ('అ.స.) ఇచ్ఛానుసారంగా వీచేది.

وَٱلشَّيَٰطِينَ كُلَّ بَنَّآءٖ وَغَوَّاصٖ ٣٧

37. మరియు షైతాను(జిన్నాతు)లలో నుండి కూడా రకరకాల కట్టడాలు నిర్మించే వాటినీ మరియు సముద్రంలో మునిగి (ముత్యాలు తీసే) వాటినీ (అతనికి వశపరచి ఉన్నాము).

وَءَاخَرِينَ مُقَرَّنِينَ فِي ٱلۡأَصۡفَادِ ٣٨

38. మరికొన్ని సంకెళ్ళతో బంధింపబడినవి కూడా ఉండేవి.

هَٰذَا عَطَآؤُنَا فَٱمۡنُنۡ أَوۡ أَمۡسِكۡ بِغَيۡرِ حِسَابٖ ٣٩

39. (అల్లాహ్ అతనితో అన్నాడు): "ఇది నీకు మా కానుక, కావున నీవు దీనిని (ఇతరులకు) ఇచ్చినా, లేక నీవే ఉంచుకున్నా, నీతో ఎలాంటి లెక్క తీసుకోబడదు."[1]

وَإِنَّ لَهُۥ عِندَنَا لَزُلۡفَىٰ وَحُسۡنَ مَـَٔابٖ ٤٠

40. మరియు నిశ్చయంగా, అతనికి మా సాన్నిహిత్యం మరియు ఉత్తమ గమ్యస్థానం ఉన్నాయి.

وَٱذۡكُرۡ عَبۡدَنَآ أَيُّوبَ إِذۡ نَادَىٰ رَبَّهُۥٓ أَنِّي مَسَّنِيَ ٱلشَّيۡطَٰنُ بِنُصۡبٖ وَعَذَابٍ ٤١

41. మరియు మా దాసుడు అయ్యూబ్‌ను గురించి ప్రస్తావించు; అతను తన ప్రభువుతో ఇలా మొరపెట్టుకున్నాడు: "నిశ్చయంగా, షైతాన్ నన్ను ఆపదకు మరియు శిక్షకు గురిచేశాడు."[2]

ٱرۡكُضۡ بِرِجۡلِكَۖ هَٰذَا مُغۡتَسَلُۢ بَارِدٞ وَشَرَابٞ ٤٢

42. (మేము అతనితో అన్నాము): "నీ కాలును నేలమీద కొట్టు. అదిగో చల్లని (నీటి చెలిమ)! నీవు స్నానం చేయటానికి మరియు త్రాగుటకూను."

1. సులైమాన్ (అ.స.) ప్రార్థన ప్రకారం అతనికి ఒకగొప్ప రాజ్యాధికారం మరియు అతని సంపత్తుల నుండి తన ఇష్టంవచ్చిన వారికి ఇవ్వవచ్చని అనుమతి కూడా ఇవ్వబడింది.

2. అయూబ్ (అ.స.) యొక్క పరీక్ష కూడా చాలా ప్రసిద్ధమైనది. అతను రోగంతో మరియు ధన, సంతాన నష్టంతో పరీక్షించబడ్డారు. అతనితోబాటు కేవలం అతని భార్య మాత్రమే మిగిలింది.

وَوَهَبْنَا لَهُۥٓ أَهْلَهُۥ وَمِثْلَهُم مَّعَهُمْ رَحْمَةً مِّنَّا وَذِكْرَىٰ لِأُوْلِى ٱلْأَلْبَٰبِ ﴿٤٣﴾

43. మరియు మేము అతని కుటుంబంవారిని మరియు వారితోబాటు, వారివంటి వారిని మా కరుణతో అతనికి తిరిగి ఇచ్చాము మరియు బుద్ధిమంతులకు ఇది ఒక హితబోధ.[1]

وَخُذْ بِيَدِكَ ضِغْثًا فَٱضْرِب بِّهِۦ وَلَا تَحْنَثْ ۗ إِنَّا وَجَدْنَٰهُ صَابِرًا ۚ نِّعْمَ ٱلْعَبْدُ ۖ إِنَّهُۥٓ أَوَّابٌ ﴿٤٤﴾

44. (అల్లాహ్ అతనితో అన్నాడు): "ఒక పుల్లల కట్టను నీ చేతిలోకి తీసికొని దానితో (నీ భార్యను) కొట్టు మరియు నీ ఒట్టును భంగపరచుకోకు."[2] వాస్తవానికి, మేము అతనిని ఎంతో సహనశీలునిగా పొందాము. అతను ఉత్తమ దాసుడు! నిశ్చయంగా, ఎల్లపుడు మా వైపునకు పశ్చాత్తాపంతో మరలుతూ ఉండేవాడు.

وَٱذْكُرْ عِبَٰدَنَآ إِبْرَٰهِيمَ وَإِسْحَٰقَ وَيَعْقُوبَ أُوْلِى ٱلْأَيْدِى وَٱلْأَبْصَٰرِ ﴿٤٥﴾

45. మరియు మా దాసులైన ఇబ్రాహీమ్, ఇస్'హాఖ్ మరియు య'అఖూబ్‌లను జ్ఞాపకంచేసుకో! వారు గొప్ప కార్యశీలురు మరియు దూరదృష్టి గలవారు.

---

1. అల్లాహ్ (సు.తా.) చివరకు అయ్యూబ్ ('అ.స.) ప్రార్థనను అంగీకరించి అతని రోగాన్ని దూరంచేశాడు. మరియు అతను కోల్పోయిన ధనాన్ని, సంతానాన్ని తిరిగి ఇచ్చాడు. అంతేగాక అతనికి రెండింతలు అధికంగా ప్రసాదించాడు.
2. రోగపీడుతుడుగా ఉన్న కాలంలో అయ్యూబ్ ('అ.స.) కోపంతో తన భార్యను - ఆమె తెలియకుండా చేసిన ఒక అపరాధానికి క్రోధితుడై - నూరు కొరడా దెబ్బలు కొడతానని ప్రమాణం చేస్తారు. ఆ ప్రమాణం పూర్తి చేయటానికి అల్లాహ్ (సు.తా.) అతనితో నూరు పుల్లల కట్టతో ఒకసారి నీ భార్యను కొట్టి నీ ప్రమాణం పూర్తిచేసుకో అని ఆదేశిస్తాడు. చూడండి, 5:89. ఈ ఆజ్ఞ కేవలం అయ్యూబ్ ('అ.స.) కొరకేనా, లేక అందరి కొరకా అనే విషయంలో వ్యాఖ్యాతల మధ్య భేదాభిప్రాయాలున్నాయి. కొందరు అంటారు: ఒకవేళ మొదట ప్రమాణం చేసినప్పుడు కఠినంగా శిక్షించదలిచే అభిప్రాయం లేకుంటే ఇలా చేయవచ్చు, (ఫత్'హ్ అల్-ఖదీర్). ఒక 'హదీస్' ద్వారా తెలుస్తోంది: ఒకసారి దైవప్రవక్త ('స'అస) ఒక బలహీనుడైన వ్యభిచారికి, నూరు కొరడా దెబ్బలకు బదులుగా నూరు పుల్లలున్న చీపురు కట్టతో ఒకేసారి కొట్టి వదిలారు (ముస్నద్ అ'హ్మద్, 5/222, ఇబ్నె మాజా).

إِنَّآ أَخۡلَصۡنَٰهُم بِخَالِصَةٖ ذِكۡرَى ٱلدَّارِ ٤٦

46. నిశ్చయంగా, మేము వారిని ఒక విశిష్టగుణం కారణంగా ఎన్నుకున్నాము, అది వారి పరలోకచింతన.

وَإِنَّهُمۡ عِندَنَا لَمِنَ ٱلۡمُصۡطَفَيۡنَ ٱلۡأَخۡيَارِ ٤٧

47. మరియు నిశ్చయంగా, మా దృష్టిలో వారు ఎన్నుకొనబడిన ఉత్తమ (పుణ్య) పురుషులలోని వారు!

وَٱذۡكُرۡ إِسۡمَٰعِيلَ وَٱلۡيَسَعَ وَذَا
ٱلۡكِفۡلِۖ وَكُلّٞ مِّنَ ٱلۡأَخۡيَارِ ٤٨

48. మరియు ఇస్మా'యీల్, అల్-యస'అ మరియు జు'ల్-కిఫ్లను[1] కూడా జ్ఞాపకంచేసుకో. మరియు వారందరూ ఎన్నుకొనబడిన పురుషులలోని వారు.

هَٰذَا ذِكۡرٞۚ وَإِنَّ لِلۡمُتَّقِينَ لَحُسۡنَ مَـَٔابٖ ٤٩

49. ఇది ఒక ప్రస్తావన. మరియు నిశ్చయంగా! దైవభీతి గలవారికి ఉత్తమ గమ్యస్థానం ఉంది.

جَنَّٰتِ عَدۡنٖ مُّفَتَّحَةٗ لَّهُمُ ٱلۡأَبۡوَٰبُ ٥٠

50. శాశ్వతమైన స్వర్గవనాలు, వాటి ద్వారాలు వారి కొరకు తెరువబడి ఉంటాయి.

مُتَّكِـِٔينَ فِيهَا يَدۡعُونَ فِيهَا بِفَٰكِهَةٖ
كَثِيرَةٖ وَشَرَابٖ ٥١

51. వారు అందులో దిండ్లను ఆనుకొని కూర్చొని, వారందులో అనేక ఫలాలను మరియు పానీయాలను అడుగుతూ ఉంటారు. (3/4)

۞ وَعِندَهُمۡ قَٰصِرَٰتُ ٱلطَّرۡفِ أَتۡرَابٌ ٥٢

52. * మరియు వారి దగ్గర సమవయస్కులు మరియు తమ చూపులను వారి కొరకే ప్రత్యేకించుకొనే శీలవతులైన స్త్రీలు ఉంటారు.[2]

---

1. అల్-యస'అ (Elisha 'అ.స.), ఇల్యాస్ (Elijah, 'అ.స.), తరువాత వచ్చిన ప్రవక్త. యస'అ, 'అరబ్బీ పదం కాదు. జు'ల్ కిఫ్ల్ కొరకు చూడండి, 21:85.

2. ఇలాంటి వివరణ ఖుర్ఆన్‌లో మూడుసార్లు వచ్చింది. ఇక్కడ, 37:48 మరియు 55:56లలో. ఇంకా చూడండి, 4:124, 16:97 మరియు 40:40, 9:72 విశ్వసించి సత్కార్యాలు చేసే వారంతా (పురుషులు, స్త్రీలు) స్వర్గవాసులవుతారు. కావున ప్రతి

هَٰذَا مَا تُوعَدُونَ لِيَوْمِ ٱلْحِسَابِ ٥٣

53. లెక్కదినం కొరకు మీ(దైవభీతి గలవారి)తో చేయబడిన వాగ్దానం ఇదే!

إِنَّ هَٰذَا لَرِزْقُنَا مَا لَهُۥ مِن نَّفَادٍ ٥٤

54. నిశ్చయంగా, ఇదే మేమిచ్చే జీవనోపాధి; దానికి తరుగులేదు!

هَٰذَا ۚ وَإِنَّ لِلطَّٰغِينَ لَشَرَّ مَـَٔابٍ ٥٥

55. ఇదే (విశ్వాసులకు లభించేది). మరియు నిశ్చయంగా, తలబిరుసుతనం గల దుష్టులకు అతిచెడ్డ గమ్యస్థానం ఉంటుంది -

جَهَنَّمَ يَصْلَوْنَهَا فَبِئْسَ ٱلْمِهَادُ ٥٦

56. నరకం! వారందులో కాల్చ బడతారు. ఎంత బాధాకరమైన విరామ(నివాస)స్థలము.

هَٰذَا فَلْيَذُوقُوهُ حَمِيمٌ وَغَسَّاقٌ ٥٧

57. ఇదే (దుష్టులకు లభించేది), కావున వారు దాని రుచిచూస్తారు; సలసలకాగే నీరు మరియు చీము.

وَءَاخَرُ مِن شَكْلِهِۦٓ أَزْوَٰجٌ ٥٨

58. ఇంకా ఇలాంటివే అనేకం ఉంటాయి!

هَٰذَا فَوْجٌ مُّقْتَحِمٌ مَّعَكُمْ ۖ لَا مَرْحَبًۢا بِهِمْ ۚ إِنَّهُمْ صَالُوا۟ ٱلنَّارِ ٥٩

59. "ఇదొక దళం, మీ వైపునకు త్రోయబడుతూ వస్తున్నది. వారికి ఎలాంటి స్వాగతం లేదు! నిశ్చయంగా, వారు నరకాగ్నిలో కాల్చబడతారు."

قَالُوا۟ بَلْ أَنتُمْ لَا مَرْحَبًۢا بِكُمْ ۖ أَنتُمْ قَدَّمْتُمُوهُ لَنَا ۖ فَبِئْسَ ٱلْقَرَارُ ٦٠

60. (సత్యతిరస్కారులు తమను మార్గం తప్పించిన వారితో) అంటారు: "అయితే మీకు కూడా స్వాగతం లేదు కదా! ఈ పర్యవసానాన్ని మా ముందుకు తెచ్చిన వారు మీరే కదా! ఎంత చెడ్డ నివాసస్థలము."

పురుషునికి శీలవతి, విశ్వాసురాలైన తన భార్య స్వర్గంలో సహవాసి ('జౌజ)గా ఉంటుంది. ఇంకా చూడండి, 36:56: 'వారు మరియు వారి సహవాసులు (అ'జ్వాజ్), చల్లని నీడలలో, ఆసనాలమీద ఆనుకొని హాయిగా కూర్చొని ఉంటారు.'

قَالُواْ رَبَّنَا مَن قَدَّمَ لَنَا هَٰذَا فَزِدۡهُ عَذَابًا ضِعۡفًا فِي ٱلنَّارِ ﴿٦١﴾

61. వారు ఇంకా ఇలా అంటారు: "ఓ మా ప్రభూ! మా యెదుట దీనిని (నరకాన్ని) తెచ్చిన వానికి రెట్టింపు నరకాగ్ని శిక్షను విధించు!"[1]

وَقَالُواْ مَا لَنَا لَا نَرَىٰ رِجَالٗا كُنَّا نَعُدُّهُم مِّنَ ٱلۡأَشۡرَارِ ﴿٦٢﴾

62. ఇంకా వారు ఇలా అంటారు: "మా కేమయింది? మనం చెడ్డవారిగా ఎంచిన వారు ఇక్కడ మనకు కనబడటం లేదేమిటి?

أَتَّخَذۡنَٰهُمۡ سِخۡرِيًّا أَمۡ زَاغَتۡ عَنۡهُمُ ٱلۡأَبۡصَٰرُ ﴿٦٣﴾

63. "మనం ఊరికే వారిని ఎగతాళి చేశామా? లేదా వారు మనకు కనుమరుగయ్యారా?"

إِنَّ ذَٰلِكَ لَحَقّٞ تَخَاصُمُ أَهۡلِ ٱلنَّارِ ﴿٦٤﴾

64. నిశ్చయంగా, ఇదే నిజం! నరకవాసులు ఇలాగే వాదులాడుకుంటారు.

قُلۡ إِنَّمَآ أَنَا۠ مُنذِرٞۖ وَمَا مِنۡ إِلَٰهٍ إِلَّا ٱللَّهُ ٱلۡوَٰحِدُ ٱلۡقَهَّارُ ﴿٦٥﴾

65. (ఓ ము'హమ్మద్!) వారితో ఇలా అను: "వాస్తవానికి నేను హెచ్చరించేవాడను మాత్రమే! అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు! ఆయన అద్వితీయుడు తన సృష్టిమీద సంపూర్ణ అధికారం గలవాడు.[2]

رَبُّ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِ وَمَا بَيۡنَهُمَا ٱلۡعَزِيزُ ٱلۡغَفَّٰرُ ﴿٦٦﴾

66. "ఆకాశాలు, భూమి మరియు వాటి మధ్య ఉన్న సమస్తానికి ప్రభువు, సర్వశక్తిమంతుడు, క్షమాశీలుడు."

قُلۡ هُوَ نَبَؤٌاْ عَظِيمٌ ﴿٦٧﴾

67. వారితో అను: "ఇది (ఈ ఖుర్ఆన్) ఒక గొప్ప సందేశం.

أَنتُمۡ عَنۡهُ مُعۡرِضُونَ ﴿٦٨﴾

68. "దాని నుండి మీరు విముఖులవుతున్నారు!"

---

1. చూడండి, 7:38 మరియు 33:67-68. అక్కడ కూడా ఇలాగే అంటారు.

2. **అల్-వాహిద్-అల్-ఖహ్హార్: అద్వితీయుడు-ప్రబలుడు**, చూడండి, 6:18 వ్యాఖ్యానం 2.

مَا كَانَ لِىَ مِنْ عِلْمٍ بِٱلْمَلَإِ ٱلْأَعْلَىٰٓ إِذْ يَخْتَصِمُونَ ﴿٦٩﴾

69. (ఓ ము'హమ్మద్! ఇలా అను): "ఉన్నత స్థానాలలో ఉన్న ముఖ్యుల (దేవదూతల) మధ్య (ఆదమ్ సృష్టిని గురించి) ఒకప్పుడు జరిగిన వివాదం గురించి నాకు తెలియదు.[1]

إِن يُوحَىٰٓ إِلَىَّ إِلَّآ أَنَّمَآ أَنَا۠ نَذِيرٌ مُّبِينٌ ﴿٧٠﴾

70. "కాని అది నాకు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారానే తెలుపబడింది. వాస్తవానికి, నేను స్పష్టంగా హెచ్చరిక చేసేవాణ్ణి మాత్రమే!"

إِذْ قَالَ رَبُّكَ لِلْمَلَٰٓئِكَةِ إِنِّى خَٰلِقٌۢ بَشَرًا مِّن طِينٍ ﴿٧١﴾

71. నీ ప్రభువు దేవదూతలతో ఇలా అన్న మాటను (జ్ఞాపకంచేసుకో): "నేను మట్టితో ఒక మనిషిని సృష్టించ బోతున్నాను.[2]

فَإِذَا سَوَّيْتُهُۥ وَنَفَخْتُ فِيهِ مِن رُّوحِى فَقَعُوا۟ لَهُۥ سَٰجِدِينَ ﴿٧٢﴾

72. "ఇక ఎప్పుడైతే, నేను అతని సృష్టిని పూర్తిచేసి అతనిలో నా (తరఫు నుండి) ఆత్మను (జీవాన్ని) ఊదుతానో అప్పుడు,[3] మీరు అతని ముందు సాష్టాంగం(సజ్దా)లో పడిపొండి."[4]

---

1. ఈ వివాదం గురించి చూడండి, 2:30-34. ఆదమ్('అ.స.)ను గురించి చూడండి, 7:11 -18, 15:26-44, 17:61-65, 18:50, 38:69-85. ఈ ఆయత్ వీటన్నింటి కంటే మొదట అవతరింపజేయబడింది.
2. బషరున్: అంటే ప్రదర్శన, ఇతరులకు కనిపించగలది.
   జిన్నున్: అంటే కనబడనిది, ఇవి రెండు వ్యతిరేక భౌతికస్థితిగల జీవాలు.
3. రూహున్: ఆత్మ (ప్రాణం), దీని యజమాని కేవలం అల్లాహ్ (సు.తా.) మాత్రమే. ఆత్మ అనేది అల్లాహ్ (సు.తా.) తప్ప ఇతరుల ఆధీనంలో లేదు. అది (ఆత్మ) ఊదగానే మానవుడు చలనంలోకి వస్తాడు. మానవునిలో అల్లాహుతా'ఆలాయే ఆత్మను ఊదాడు. ఇది ఎంత గౌరవప్రదమైన విషయం.
4. ఈ సజ్దా గౌరవార్థం చేసిందే. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞను శిరసావహించటానికి. ఇది ఆరాధనగా చేసిన సజ్దా కాదు. దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) సున్నత్‌లో గౌరవార్థం చేసే సజ్దా కూడా హరాం చేయబడింది. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ఒకవేళ ఇది అనుమతించబడి ఉంటే నేను స్త్రీకి తన భర్తకు సజ్దా చేసే అనుమతి ఇచ్చేవాడిని.' (తిర్మిజీ', అల్బానీ ప్రమాణీకం).

فَسَجَدَ ٱلۡمَلَٰٓئِكَةُ كُلُّهُمۡ أَجۡمَعُونَ ٧٣

73. అప్పుడు దేవదూతలందరూ కలసి అతనికి సజ్దా చేశారు[1] -

إِلَّآ إِبۡلِيسَ ٱسۡتَكۡبَرَ وَكَانَ مِنَ ٱلۡكَٰفِرِينَ ٧٤

74. ఒక్క ఇబ్లీస్ [2] తప్ప! అతడు గర్వితుడయ్యాడు మరియు సత్య తిరస్కారులలో కలిసిపోయాడు.

قَالَ يَٰٓإِبۡلِيسُ مَا مَنَعَكَ أَن تَسۡجُدَ لِمَا خَلَقۡتُ بِيَدَيَّۖ أَسۡتَكۡبَرۡتَ أَمۡ كُنتَ مِنَ ٱلۡعَالِينَ ٧٥

75. (అల్లాహ్) ఇలా అన్నాడు: "ఓ ఇబ్లీస్! నేను నా రెండు చేతులతో సృష్టించిన వానికి సాష్టాంగం (సజ్దా) చేయకుండా నిన్ను ఆపింది ఏమిటీ? నీవు గర్వితుడవై పోయావా! లేదా నిన్ను, నీవు ఉన్నతశ్రేణికి చెందిన వాడవనుకున్నావా?"

قَالَ أَنَا۠ خَيۡرٞ مِّنۡهُ خَلَقۡتَنِي مِن نَّارٖ وَخَلَقۡتَهُۥ مِن طِينٖ ٧٦

76. (ఇబ్లీస్) అన్నాడు: "నేను అతనికంటే శ్రేష్ఠుడను. నీవు నన్ను అగ్నితో సృష్టించావు మరియు అతనిని మట్టితో సృష్టించావు."

قَالَ فَٱخۡرُجۡ مِنۡهَا فَإِنَّكَ رَجِيمٞ ٧٧

77. (అల్లాహ్) అన్నాడు: "ఇక ఇక్కడి నుండి వెళ్ళిపో! నిశ్చయంగా, నీవు భ్రష్టుడవు.

وَإِنَّ عَلَيۡكَ لَعۡنَتِيٓ إِلَىٰ يَوۡمِ ٱلدِّينِ ٧٨

78. "మరియు నిశ్చయంగా, తీర్పుదినం వరకు నీపై నా శాపం (బహిష్కారం) ఉంటుంది."

قَالَ رَبِّ فَأَنظِرۡنِيٓ إِلَىٰ يَوۡمِ يُبۡعَثُونَ ٧٩

79. (అప్పుడు ఇబ్లీస్) ఇలా మనవి చేసుకున్నాడు: "ఓ నా ప్రభూ! మృతులు తిరిగి లేపబడే దినంవరకు నాకు వ్యవధి నివ్వు!"

---

1. దైవదూతలందరూ కలసి ఒకే సారి సజ్దా చేశారు.
2. ఇబ్లీస్ దైవదూత కాడు, అతడు జిన్, అగ్నితో సృష్టించబడ్డాడు. దైవదూత ('అలైహిమ్ స.)లు జ్యోతి(నూర్)తో సృష్టించబడ్డారు. ఆదమ్‌కు దైవదూతలు సజ్దా చేసినప్పుడు అతడు అక్కడ ఉండి కూడా అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞను శిరసావహించలేదు, కాబట్టి అల్లాహ్ (సు.తా.) అతన్ని శపించాడు (బహిష్కరించాడు).

80. (అల్లాహ్) సెలవిచ్చాడు: "సరే! నీకు వ్యవధి ఇవ్వబడుతోంది!

81. "ఆ నియమితదినపు ఆ గడువు వచ్చే వరకు."

82. (ఇబ్లీస్) అన్నాడు: "నీ శక్తి సాక్షిగా నేను వారందరినీ తప్పుదారి పట్టిస్తాను;

83. "వారిలోనుండి నీవు ఎన్నుకున్న నీ దాసుల్ని తప్ప!"

84. (అల్లాహ్) అన్నాడు: "అయితే సత్యం ఇదే! మరియు నేను సత్యం పలుకుతున్నాను;

85. "నీవు మరియు వారిలో నుండి నిన్ను అనుసరించే వారందరితో నేను నరకాన్ని నింపుతాను!"

86. (ఓ ప్రవక్తా!) వారితో అను: "నేను దీని (ఈ సందేశం) కొరకు మీ నుండి, ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటంలేదు మరియు నేను వంచకులలోని వాడను కాను.

87. "ఇది (ఈ ఖుర్ఆన్) సమస్తలోకాల వారందరికీ కేవలం ఒక జ్ఞాపిక (హితబోధ)!

88. "మరియు అచిర కాలంలోనే దీని ఉద్దేశాన్ని (వార్తను) మీరు తప్పక తెలుసుకుంటారు."

*****

قَالَ فَإِنَّكَ مِنَ ٱلْمُنظَرِينَ ﴿٨٠﴾

إِلَىٰ يَوْمِ ٱلْوَقْتِ ٱلْمَعْلُومِ ﴿٨١﴾

قَالَ فَبِعِزَّتِكَ لَأُغْوِيَنَّهُمْ أَجْمَعِينَ ﴿٨٢﴾

إِلَّا عِبَادَكَ مِنْهُمُ ٱلْمُخْلَصِينَ ﴿٨٣﴾

قَالَ فَٱلْحَقُّ وَٱلْحَقَّ أَقُولُ ﴿٨٤﴾

لَأَمْلَأَنَّ جَهَنَّمَ مِنكَ وَمِمَّن تَبِعَكَ مِنْهُمْ أَجْمَعِينَ ﴿٨٥﴾

قُلْ مَآ أَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ وَمَآ أَنَا۠ مِنَ ٱلْمُتَكَلِّفِينَ ﴿٨٦﴾

إِنْ هُوَ إِلَّا ذِكْرٌ لِّلْعَٰلَمِينَ ﴿٨٧﴾

وَلَتَعْلَمُنَّ نَبَأَهُۥ بَعْدَ حِينٍۭ ﴿٨٨﴾